నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
nipuna
Every Wednesday Free Suppliment
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
7 మే 2025
పేజీలు 8



నమస్తే మిత్రమా!
నమస్తే తెలంగాణ, తెలంగాణ టుడే
పత్రికలకు చందాదారులు కావాలనుకొంటున్నారా?
ఈ కింది నంబర్‌కి మిస్డ్‌కాల్ ఇవ్వండి
96725 33434
మరిన్ని వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.
86396 99985
86396 99986


# నిట్, ఐఐఐటీల్లో ఎంసీఏ

## (నిమ్‌సెట్-2025)

**డిగ్రీ పూర్తి చేశారా ? పేరుగాంచిన సంస్థల్లో ప్రొఫెషనల్ పీజీ కోర్సులు చేయాలనుకుంటున్నారా ? అయితే ఈ సమాచారం మీ కోసమే.. నిట్, ఐఐటీలు దేశంలో సాంకేతిక విద్యకు పేరుగాంచిన సంస్థలు. వీటిలో ప్రొఫెషనల్ పీజీ కోర్సులు చేస్తే ట్యాగ్ వ్యాల్యూతో పాటు ప్లేస్‌మెంట్ అవకాశాలు మెండుగా ఉంటాయి. దేశవ్యాప్తంగా ఉన్న 11 ఎన్ఐటీలు, రెండు ఐఐఐటీల్లో ఎంసీఏలో ప్రవేశాల కోసం ప్రకటన విడుదలైన నేపథ్యంలో ఆ వివరాలు సంక్షిప్తంగా...**

**నిమ్‌సెట్**

- నిట్ ఎంసీఏ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (నిమ్‌సెట్-2025)
- ఈ ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా మాస్టర్ ఆఫ్ కంప్యూటర్స్ అప్లికేషన్స్ (ఎంసీఏ) కోర్సులో ప్రవేశాలు కల్పిస్తారు.
- ఈసారి నిమ్‌సెట్‌ను తిరుచిరాపల్లి ఎన్ఐటీ నిర్వహిస్తుంది.

**అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో మూడేండ్ల బీఎస్సీ లేదా బీఎస్సీ (ఆనర్స్) లేదా బీసీఏ లేదా బీ వొకేషనల్ (కంప్యూటర్ అప్లికేషన్) లేదా బీబీఏ (కంప్యూటర్ అప్లికేషన్స్) ఉత్తీర్ణత లేదా బీఈ/బీటెక్ ఉత్తీర్ణత.

**నోట్:** మూడేండ్ల డిగ్రీ కోర్సులో మ్యాథ్స్/స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ చదివిన వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

**పరీక్ష విధానం**

- ఆన్‌లైన్ విధానంలో పరీక్ష నిర్వహిస్తారు.
- పరీక్షలో 120 మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలు ఇస్తారు.
- ప్రశ్నపత్రం ఇంగ్లిష్ మాధ్యమంలో ఉంటుంది.

**పరీక్షలో..**

**పార్ట్-1:** మ్యాథ్స్- 50 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన జవాబుకు 12 మార్కులు. తప్పు జవాబుకు మూడు మార్కులు కోత విధిస్తారు. మొత్తం 600 మార్కులు. పరీక్ష సమయం 70 నిమిషాలు.

**పార్ట్-2:** దీనిలో అనలిటికల్ ఎబిలిటీ & లాజికల్ రీజనింగ్-40 ప్రశ్నలు ఇస్తారు. ప్రతి సరైన జవాబుకు ఆరు మార్కులు. తప్పు జవాబుకు 1.5 మార్కులు కోత విధిస్తారు. మొత్తం 240 మార్కులు. పరీక్ష సమయం 30 నిమిషాలు.

**పార్ట్ -3:** దీనిలో కంప్యూటర్ అవేర్‌నెస్-20 ప్రశ్నలు ఇస్తారు. దీనిలో సరైన జవాబుకు ఆరు మార్కులు. తప్పు జవాబుకు 1.5 మార్కులు కోత విధిస్తారు. మొత్తం 120 మార్కులు. అదేవిధంగా జనరల్ ఇంగ్లిష్ -10 ప్రశ్నలు ఇస్తారు. సరైన జవాబుకు నాలుగు మార్కులు. తప్పు జవాబుకు ఒకమార్కు కోత విధిస్తారు. మొత్తం 40 మార్కులు. పరీక్ష సమయం 20 నిమిషాలు.

- రాష్ట్రంలో పరీక్ష కేంద్రాలు- హైదరాబాద్, వరంగల్

**ప్రవేశాలు కల్పించే సంస్థలు**

- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటీ) - అగర్తలా, ఎంఎన్ఎన్ఐటీ అలహాబాద్, ఎన్ఐటీ-భోపాల్, ఢిల్లీ, జంషెడ్‌పూర్, కురుక్షేత్ర, పట్నా, రాయ్‌పూర్, తిరుచిరాపల్లి, వరంగల్, ఐఐఐటీ భోపాల్, ఐఐఐటీ వడోదర (గాంధీనగర్ క్యాంపస్/ఇంటర్నేషనల్ క్యాంపస్ డయ్యూ). మొత్తం 11 నిట్‌లు, 2 ఐఐఐటీల్లో ఎంసీఏ ప్రవేశాలు కల్పిస్తారు.

**సంస్థ**

| నిట్/ఐఐఐటీ | సీట్ల సంఖ్య |
|---|---|
| అగర్తలా | 60 |
| అలహాబాద్ | 116 |
| భోపాల్ | 115 |
| ఢిల్లీ | 25 |
| జంషెడ్‌పూర్ | 115 |
| కురుక్షేత్ర | 64 |
| కురుక్షేత్ర (సెల్ఫ్ ఫైనాన్సింగ్) | 42 |
| పట్నా | 40 |
| పట్నా (సెల్ఫ్ ఫైనాన్సింగ్) | 40 |
| పట్నా (డేటా సైన్స్ అండ్ ఇన్ఫర్మాటిక్స్) | 40 |
| రాయ్‌పూర్ | 110 |
| తిరుచిరాపల్లి | 115 |
| వరంగల్ | 58 |
| మేఘాలయ | 20 |
| ఐఐఐటీ భోపాల్ | 75 |
| ఐఐఐటీ వడోదర (గాంధీనగర్ క్యాంపస్) | 120 |
| ఐఐఐటీ వడోదర (డయ్యూ క్యాంపస్) | 90 |
| పట్నా(ఐవోటీ) | 40 |
| మొత్తం | 1285 |

**నోట్:** ఎన్ఐటీ పట్నాలో డేటా సైన్సెస్ అండ్ ఇన్ఫర్మాటిక్స్, ఏఐ&ఐవోటీ కోర్సులు ఉన్నాయి.



**ముఖ్యతేదీలు**

దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
చివరితేదీ: మే 16 (సాయంత్రం 5 వరకు)
పరీక్షతేదీ: జూన్ 8 (మధ్యాహ్నం 2 నుంచి 4 వరకు)
పూర్తి వివరాల కోసం వెబ్‌సైట్: https://nimcet.admissions.nic.in


కేశవపంతుల వేంకటేశ్వరశర్మ